# DIGITAL MAGAZINES

BY

way2news

#IndiaReadsWay2News


NEXT LEVEL

SHORT NEWS

हिंदी | தமிழ் | తెలుగు | ಕನ್ನಡ | മലയാളം

मराठी | ગુજરાતી | বাংলা

Trusted By **5Crore** Indians


way2news®
#IndiaReadsWay2News
13th May
రైతు నేస్తం
EVERY FRIDAY
ఫిష్ అమినో యాసిడ్- సేంద్రీయ ద్రవ ఎరువు
(ఖర్చు లేనిది)
SWIPE LEFT

## పర్యావరణ అనుకూలమైనది

ఫిష్ అమినో యాసిడ్ (FAA) అనేది చెడిపోయిన చేపలు అదేవిధంగా చేపల వ్యర్థాలైన ఎముకలు, తలలు, అంతర్గత అవయవాలు, చర్మం వంటి వాటితో తయారైన సేంద్రీయ ద్రవ ఎరువు.

FAAలో నైట్రోజన్ (90%),


ఫాస్పరస్ (2.5%) ఉంటుంది.




ఫిష్ అమినో యాసిడ్ ఎలా తయారు చేయాలో, దానిని ఎలా ఉపయోగించాలో తెలుసుకుందాం.

# ఫిష్ అమినో యాసిడ్ (FAA) యొక్క ప్రయోజనాలు

- నేల సారవంతంగా మారుతుంది. పోషకాలు సుసంపన్నంగా ఉంటాయి.
- పంట దిగుబడి 10%-40% పెరుగుతుంది.
- సూక్ష్మజీవులు & వానపాములు చేరి భూమిని వదులుగా చేసి, సారవంతం చేస్తాయి.
- విత్తనాలు మొలకెత్తడానికి తోడ్పడుతుంది. పంట వేర్లు, ఆకుల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. కిరణజన్య సంయోగక్రియను మెరుగుపరుస్తుంది.



## సహజ పదార్థాలు అవసరం



చేప వ్యర్థాలు 5kg



బెల్లం 6 kg



పెద్ద సైజు బకెట్/కంటైనర్.

టిప్స్: చేపల వ్యర్థాలు ఉచితంగా చేపల మార్కెట్‌లో దొరుకుతాయి.



## FAA తయారీ ప్రక్రియ

- ఒక పెద్ద బకెట్/కంటెయినర్ తీసుకొని అందులో 5 కిలోల చేపల వ్యర్థాలను వేయండి.
- (చేప పొలుసులు, పేగులు & చేపల తోకలను సన్నగా కోయండి.)
- ఇప్పుడు పెద్ద కర్రను ఉపయోగించి చేప వ్యర్థాలను కలియబెట్టండి.
- చివరగా 6 కిలోల బెల్లం వేసి కర్రతో కలియతిప్పండి.

గమనిక: ఈ కంటైనర్‌ను గాలి చొరబడకుండా కప్పి నీడలో 20 రోజులు ఉంచండి.



## 20 రోజుల తర్వాత

20వ రోజు బకెట్ తెరిస్తే తేనె రంగులో ద్రవం తయారవుతుంది. చేపల వ్యర్థాలు బకెట్ దిగువన చేరుతాయి.

గమనిక: ఈ ద్రవం నుండి దుర్వాసన లేకపోతే ఫిష్ అమైనో ఆమ్లం ఉపయోగించడానికి రెడీగా ఉన్నట్లు.



## FAA ఎలా ఉపయోగించాలి

200 మి.లీ ఫిష్ అమినో యాసిడ్
(కంటెయినర్‌లో తేలియాడే ద్రవం) తీసుకుని
అందులో 10 లీటర్ల నీటిని కలపండి.

దీనిని నేరుగా పంటపై పిచికారీ చేయవచ్చు.
పంట 3 రోజులలో ఏపుగా పెరుగుతుంది.



## FAA యొక్క గడువు తేదీ ఏమిటి?

ఫిష్ అమినో యాసిడ్‌ను 6నెలల వరకు ఉపయోగించవచ్చు.

రైతులు నత్రజని కోసం యూరియాను ఉపయోగించకుండా ఈ సేంద్రియ ద్రవ ఎరువును ఉపయోగించవచ్చు.



గమనిక: ఈ ద్రవ ఎరువును కుక్కలు & పిల్లుల వంటి పెంపుడు జంతువులకు దూరంగా ఉంచండి.

# మీరు అన్ని మొక్కలపై FAAని ఉపయోగించవచ్చా?




ఫిష్ అమినో యాసిడ్ అనేది తేలికపాటి సేంద్రియ ఎరువు. ఇది మొక్కల పెరుగుదలకు ఏ దశలోనైనా ఉపయోగించవచ్చు. గులాబీలు, కూరగాయలు, పండ్లు, ఫెర్న్‌లు, ఇంట్లో పెరిగే మొక్కలతో సహా అన్ని మొక్కలకు ఇది సమృద్ధిగా ఖనిజాలు & విటమిన్‌లను అందిస్తుంది.

సేంద్రీయ వ్యవసాయాన్ని చేయండి. దీన్ని మీ కుటుంబం & స్నేహితులతో పంచుకోండి.

way2news
#IndiaReadsWay2News

# Liked our content

Share it with your
loved ones

5,00,00,000

యూజర్లు విశ్వసించిన
యాప్

Download Now

GET IT ON Google Play

Download on the App Store